శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పెంచలకోనలో వైభవంగా క్రిష్ణాష్టమి వేడుకలు





**పెంచలకోన(రాపూరు),సెప్టంబరు07(ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో గురువారం శ్రీ కృష్ణాష్టమి సందర్బంగా కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం క్రిష్ణాలంకరణలోని స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పాలు,పెరుగు, తేనే.నెయ్యి,పంచాదార, పసుపు,కుంకుమ, చందనంతో పాటు పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో ప్రత్యేకంగా అభిషేకం(స్నపన తిరుమంజనం) నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు ఆలయ ముందు బాగాన ఉట్టి మహోత్సవం నిర్వహించారు. ఆలయ సహాయక కమీషనర్, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది ఈ ఉట్టి మహోత్సవంలో పాల్గోని ఉత్సహంగా ఉట్టి కోట్టారు. అనంతరం స్వామి వారికి శ్రీ కృష్ణ ఆలంకారం నిర్వహించి శేషవాహన సేవను నిర్వహించారు. ఈ సందర్బంగా పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన బోజన,వసతి ఏర్పాట్లును ఆలయ సహాయ కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను, స్వామి వారి ఆలంకరణ ఏర్పాట్లను ఆలయ ప్రధానార్చకులు పెంచలయ్య స్వామి,రామయ్య స్వామి, అర్చక స్వామలు శశి స్వామి,మధు స్వామి, నాగరాజు స్వామి తదితరులు నిర్వహించారు.

## జిల్లా పరిషత్ పరిషత్ సిబ్బందికి పదోన్నతులు



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త** జిల్లా పరిషత్ నూతన కార్యాలయంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ జడ్పీసీఈఓ చిరంజీవితో కలిసి జిల్లా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేసే సిబ్బందికి పదోన్నతులు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఆనం మాట్లాడుతూ జిల్లా పరిషత్ యాజమాన్యం పరిధిలో పనిచేయుచున్న ఆఫీసర్ సబార్డినేట్‌లు 24 మందికి రికార్డు, ల్యాబ్, లేబరేటరీ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించడం జరిగింది. ఒకరికి రికార్డు అసిస్టెంట్ నుంచి జూనియర్ సహాయకునిగా, ఒకరికి ఆఫీస్ సబార్డినేట్ నుంచి టైపిస్టుగా పదోన్నతి కల్పించారు. ఇద్దరికి జూనియర్ సహాయకులుగా, ఒకరికి టైపిస్టుగా, ఒకరికి ఆఫీసు సబార్డినేట్‌గా కారుణ్య నియామకాలను అందజేశారు. మొత్తం 30మందికి ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీకార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువతలో జాతీయ సమైక్యత భావం కలిగి ఉండాలి



**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** యువతలో జాతీయ సమైక్యత, మతసామరస్యం, ధైర్య సాహసాలు, సోదరభావం పెంపొందించడమే యువజన ఉత్సవాల ప్రధాన లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. గురువారం నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవన్‌లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ 1995 సంవత్సరం నుంచి జాతీయ స్థాయి యువజన ఉత్సవాలను ఒక్కో రాష్ట్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నిర్వహిస్తున్న వివిధ క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల్లో ప్రతిభ చూపించి జాతీయ స్థాయిలో ఆంధ్ర రాష్ట్ర గౌరవాన్ని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. తొలుత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెట్నల్ సీఈవో నాగరాజకుమారి, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆక్రమణల తొలగింపునకు చర్యలు



**వింజమూరు,సెప్టెంబర్7,ప్రభాతవార్త:**వింజమూరు మండలం శంఖవరంలో వంకపోరంబోకు స్థలం ఆక్రమణలకు గురై ంది. ఈ స్థలంలో అనే తాత్కాలిక నిర్మాణాలను చేయడంతో కావలి ఆర్‌డిఓ శీనానాయక్ పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని ఎస్ఐ సి.హెచ్.కోటిరెడ్డిని, తహసిల్దార్ చొప్పారవీంద్రబాబును ఆదేశించారు. ఈసందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ గ్రామంలోని వాగు పోరంబోకు వద్ద ఆక్రమణలు చేసి పేడదిబ్బలు, పశువుల కొట్టాలు వేసి వర్షపునీరు, మురుగునీరు వెళ్ళేందుకు వీలులేకుండా చేస్తున్న విషయమై సర్పంచ్ భోగిరెడ్డి మల్లీశ్వరి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. దాంతో ఈ పరిశీలన చేశామన్నారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ కోసం ఆక్రమణదారులకు నోటీసులను అందజేసి భూఆక్రమణల చట్టం ద్వారా ఆక్రమణలు తొలగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రాజేష్‌బాబు, ఆర్ఐ శిరాజ్ ,సచివాలయ కార్యదర్శి సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కమీషనర్



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త** నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ పోలింగ్ కేంద్రాలను కమీషనర్ వికాస్ మర్మత్ గురువారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. వెంకటేశ్వరపురం గాంధీ గిరిజన కాలనీ, ఇసుక డొంక, రంగనాయకులపేట తదితర ప్రాంతాల్లోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రాలను కమీషనర్ తనిఖీ చేశారు. నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ దేవీ కుమారి, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్త వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి





**ఇందుకూరుపేట, సెప్టెంబరు 7,ప్రభాతవార్త** భాతదేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన సృష్టికర్త వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మైపాడు గ్రామంలో దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సభకు ముఖ్య అతిధులుగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వైసీపీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు విచ్చేసి లక్ష గడప కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ప్రసన్నను అభినందించారు. వారి వారి సందేశాలలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అవి ప్రజలకు అందుతున్న తీరు ప్రజల నుంచి వ్యక్తం అవుతున్న సంతృప్తి వివరించారు. ప్రసన్న కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించినట్లు తెలిపారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. వైకాపా ప్రభుత్వ పాలనలో రైతాంగం సుభిక్షంగా ఉన్నారని పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించి సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో చంద్రబాబు పరాభవం తప్పదని తిరిగి వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయం సాధించడం ఖాయమన్నారు. విజయోత్సవ సభకు విచ్చేస్తున్న ప్రసన్నకుమార్‌రెడ్డి ముఖ్య అతిథులను నరసాపురం కూడలి నుంచి భారీ ర్యాలీతో స్వాగతించారు. నియోజకవర్గంలో కోవూరు, ఇందుకూరుపేట, విడవలూరు, కొడవలూరు, బుచ్చి మండలాల నుంచి అధిక సంఖ్యలో వైకాపా నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ ఆనం అరుణమ్మ, మైపాడు స్థానిక నేత దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, నల్లపురెడ్డి రంజిత్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, మండల వైసీపీ కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, గునుపాటి సురేష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ షేక్ అల్లాభక్షు, కొరుటూరు ప్రసాద్, స్థానిక నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వచ్చే నెల 15 నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త** రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల 15 నుంచి నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ముందస్తు చర్యలు పటిష్ఠంగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వర్చువల్‌గా సమావేశమై జిల్లాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా ప్రాధాన్యత ఇండికేటర్స్ లక్ష్య సాధన, మహిళల ఆరోగ్యం, పిల్లల సంక్షేమం, విద్య, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం సరఫరా, గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో 100 శాతం అమలు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు, ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం అమలు, మన బడి, నాడు-నేడు, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల ద్వారా జరుగుచున్న పనుల పురోగతి, జగనన్నకు చెబుదాం కార్యక్రమం అమలు తదితర అంశాలపై చేపట్టాల్సిన చర్యలు, పురోగతి పై సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జడ్పీ సీఈఓ చిరంజీవి, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, డీఈఓ గంగా భవాని, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, డీఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ పెంచలయ్య, డీసీహెచ్ఎస్ రమేష్‌నాథ్, ఐసీడీఎస్ పీడీ హేనా సుజన, పురపాలక శాఖ ఎస్ఈ సంపత్‌కుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ అంకమ్మతల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠ





**కందుకూరు,సెప్టెంబర్7,ప్రభాతవార్త** అశేష భక్తజనుల జయజయ ధ్వానాల మధ్య శ్రీ అంకమ్మతల్లి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఆగమశాస్త్ర యుక్తంగా వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి స్వీయ పర్యవేక్షణలో అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని కన్నులారా వీక్షించడానికి భక్తజనులు అశేషంగా దేవాలయానికి తరలివచ్చారు. దేవాలయ ప్రాంగణమంతా భక్తజన సందోహంతో కిక్కిసిపోయింది. అమ్మవారి దేవాలయాన్ని పలు రకాల పూలమాలలతో అందంగా తీర్చిదిద్దారు. ముందుగా దేవాలయంపై కలశ ప్రతిష్ఠ చేసి అనంతరం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని వేద పండితులు అత్యంత నిష్ఠాగరిష్ఠంగా పూర్తిచేశారు. అమ్మవారిని దర్శించడానికి వేలాదిమంది భక్తులు ఉదయం నుండే క్యూలో బారులు తీరారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమాలను ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఆసాంతం పర్యవేక్షించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం దంపతులు, మాజీ మున్సిపల్ చైర్మన్ లింగయ్య నాయుడు, దేవస్థాన పున:నిర్మాణ కమిటీ బాధ్యులు, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పట్టణంలో అన్ని దారులు శ్రీ అంకమ్మతల్లి దేవాలయం వైపే

**కందుకూరు,సెప్టెంబర్7, ప్రభాతవార్త** శ్రీ అంకమ్మతల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా గురువారం కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర నుండి తంతి తపాలా ప్రధాన కార్యాలయం వరకు ఏర్పాటు చేసిన భోజన స్టాల్స్ వద్ద వేలాదిమంది భక్తాదులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించి తరించారు. కందుకూరులోని ప్రతి ఒక్కదారి అంకమ్మ దేవాలయం వైపే అన్నట్లుగా పట్టణంలోని ప్రజలందరూ చిన్న,పెద్ద తేడా లేకుండా అమ్మవారి దర్శన భాగ్యం కోసం కడుభక్తితో దేవాలయ ప్రాంగణాన్ని చేరుకున్నారు. మొత్తంమీద నేల ఈనిందా.... అన్నట్లు అమ్మవారి భక్త జన సందోహంతో దేవాలయ ప్రాంగణం కిటకిటలాడింది. ప్రతి ఒక్కరూ అంగరంగవైభవంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని వీక్షించి తరించారు.



# పర్యావరణ సమతుల్యత కాపాడాలని ర్యాలీ



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త** వాయుకాలుష్యాన్ని కారణమయ్యే కర్బన ఉద్గారాల వినియోగంపై ప్రజలంతా చైతన్యం పెంచుకుని పర్యావరణ సమతుల్యతను కాపాడాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల తదితర మంత్రిత్వ శాఖ జాతీయ, రాష్ట్ర, పట్టణ స్థాయిలో ప్రతి ఏటా సెప్టెంబరు 7వ తేదీన నిర్వహించే(నిర్మల ఆకాశము కొరకు స్వచ్ఛ వాయువులు) అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్థానిక వీఆర్‌సీ కూడలి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు స్వచ్ఛమైన వాయు పరిస్థితులను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయ వ్యర్థాలను, పోగుపడిన చెత్తను తగలబెట్టడం మానుకోవాలని, అనవసరంగా ఏసీ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, సంప్రదాయేతర ఇంధన వనరుల వాడకాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై పౌరులంతా బాధ్యతగా మెలిగి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ ర్యాలీలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ రాజశేఖర్, ఎస్ఈ సంపత్‌కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, సిటీ ప్లానర్ దేవికుమారి, ప్రసాద్, సచివాలయం కార్యదర్శులు, నగరపాలక సంస్త ఇండోర్ ఔట్ డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో మాలేపాటి



**కావలి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త** కావలి పట్టణం పాతవూరులోని కృష్ణ మందిరంలో గురువారం జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపకులు బొంతా శ్రీనివాసులు యాదవ్ ఆహ్వానం మేరకు మాలేపాటి ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను ఆలయ బాధ్యులు సాదరంగా ఆహ్వానించి వారికి తీర్ధప్రసాదాలు అందజేశారు. మాలేపాటిని దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి నాయకులు పోతుగంటి శ్రీకాంత్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో సేవలను పెంచండి



**వరికుంటపాడు,,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాల్లో ప్రజలకందించే సేవలను మరింత పెంచాలనీ ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి అన్నారు.మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామ సచివాలయాన్ని ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి తనిఖీ చేసి,పలు రికార్డులను పరిశీలించి,సిబ్బంది తగిన సలహాలు సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది తప్పనీ సరిగా సమయపాలన పాటించాలనీ,యూనిఫామ్ ధరించాలనీ సూచించారు.రికార్డులను ఎప్పటికప్పుడు సిద్ధం చేసుకోవాలన్నారు.సచివాలయాల్లో అందించే వివిధ రకాల సేవలను మరింత అవగాహన కల్పించి ,సేవల సంఖ్యను పెంచాలన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాన్నారు.ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి వెంకటకృష్ణయ్య తదితరుల పాల్గోన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఇఒ



**వింజమూరు,సెప్టెంబర్7,ప్రభాతవార్త:** వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఇఒ మధుసూధన్‌రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంటగదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం తనిఖీలో భాగంగా భోజనాన్ని పరిశీలించి విద్యార్థులను స్వయంగా భోజనం గురించి తెలుసుకున్నారు.ఇదే మెనూను అమలు చేయాలని విద్యార్థులు కోరారని తెలిపారు. భోజన నిర్వాహకులపై వచ్చిన ఫిర్యాదు మేరకు ఎంఇఒ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంఇఒ భోజనం బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. శుక్రవారం విద్యా కమిటీతో, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి భోజన నిర్వాహకులపై వచ్చిన ఫిర్యాదులను తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించి జిల్లా ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీత ఉపాధ్యాయులకు సన్మానం



**వింజమూరు, సెప్టెంబర్7,ప్రభాతవార్త:** వింజమూరులోని బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. మాలకొండయ్య, ఉపాధ్యాయులు మహేంద్ర, అబ్దుల్ సలాంలు ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డును పొందారు. వారిని గురువారం పాఠశాల ఉపాధ్యాయులు అవార్డు గ్రహీతలను పూలమాలలు , శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పలువురు ఉపాధ్యా యులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన, క్రమశిక్షణ , పాఠశాల నిర్వహణ , పాఠశాలలో విద్యార్థులు ప్రతిభా ఉపకార వేతనాలు పొందడం ఉత్తమంగా ఉండడంతో ఈ అవార్డులను తమ పాఠశాల ఉపాధ్యాయులు పొందారన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నెహ్రూనికేతన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**నెల్లూరు,సెప్టెంబరు6 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక శెట్టిగుంటరోడ్డు, బట్టీల వారి వీధిలోని నెహ్రూనికేతన్ పాఠశాలలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పివి.కృష్ణారావు మా ట్లాడుతు చిన్నారులకు నేటి సాంప్రదా యా లు, పండుగలు వంటి వాటి విశిష్టత తెలి పేందుకు ఇటువంటి పర్వదినాలను పాఠ శాలల్లో జరుపుకోవటం జరిగిందన్నారు. అ నంతరం శ్రీకృష్ణుని లీలలను ఆయన విద్యా ర్థులకు వివరించారు. అనంతరం చిన్నారులు గోపిక, శ్రీకృష్ణుని వేషదారణిల్లో ప్రదర్శించిన సాంస్కృ ృతిక కార్యక్రమాలు అందరిని రంజిం పచేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ పనులను పరిశీలించిన సర్పంచ్



**వింజమూరు,సెప్టెంబర్7,ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని స్టేట్‌బ్యాంక్ వెనుకవైపు ఉన్న నివాసాలకు నూతనంగా నిర్మించిన డ్రైనేజీ పనులను సర్పంచ్ నల్లగొండ్ల సృజన గురువారం పరిశీలించారు. ఆప్రాంతంలో సుమారు 400మీటర్ల పొడవుగల డ్రైనేజీ కాలువ ఏర్పాటును గుర్తించి పనులు చేపట్టామన్నారు. నాణ్యతాప్రమాణాలతో పనిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 15వ ఆర్థికసంఘం నిధుల ద్వారా ఈ పనులు చేపట్టామన్నారు. గతంలో ఈప్రాంతంలో వర్షాలు కురిస్తే చెరువుకింద ఉన్న ప్రాంతం కావడంతో మురుగునీరు, వర్షపునీరు ఏకమై బయటకు వెళ్ళే మార్గం లేక రోడ్డుపైకి ప్రవహిస్తుండడంతో అనేక ఇబ్బందులను ఈ ప్రాంతవాసులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి రావడంతో వెంటనే పంచాయతీ నిధులతో డ్రైనేజీ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావ్, ఎన్.రాయుడు పాల్గొన్నారు.

## పంట నమోదు రికార్డు పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**కొడవలూరు సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, ఎల్లాయపాలెంగ్రామంలో గురువారం జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్‌రాజు పంట నమోదు రికార్డులను పరిశీలించారు కార్యక్రమాని చేపట్టారు, ఈ సందర్భంగా అయన కరీఫ్ 2023లో గ్రామ వ్యవసాయ సహాయకులు నమోదు చేసినటువంటి పంట వివరముల జాబితా (సూపర్ చెక్ రికార్డ్స్) తనిఖీ చెయడం జరిగింది. అనంతరం అయన మాట్లాడుతూ పంట నమోదు ప్రక్రియ అనేది పంట భీమా, పంట కొనుగోలుకు, నష్టమునకు సున్న వడ్డీ పంట రణాల విషయంలో ఈ జాబితా ప్రకారమే ఆధారపడి ఉంటుందని అన్నారు. కాబట్టి రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు ప్రక్రియ అయిన వెంటనే బయోమెట్రిక్ వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ జెడిఏ అధికారి నర్‌సోజి, మండల వ్యవసాయాధికారి సిహెచ్. లక్ష్మీ, గ్రామ వ్యవసాయ సహాయకులు ఉమామహేష్, సొసైటీ సిఇవో జి. వంశీ, గ్రామ రైతులు పాల్గోన్నారు.

## మహిళాభివృద్ధికి ప్రత్యేక పథకాలు



**నెల్లూరు సెప్టెంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** మహిళల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారికోసం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. గురువారం రూరల్ నియోజకవర్గంలోని 29వ డివిజను గాంధీనగర్‌లో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకి రూ.1500 వందలు, తల్లికి వందనంతో ఇంట్లో చదువుకునే ప్రతి బిడ్డకి ఏడాదికి రూ.15వేలు, ఏడాదికి ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం అధికారంలోకి వస్తానే అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కనపర్తి గంగాధర్, జి చెంచయ్య, అస్లాం, మమతారెడ్డి, జిలాని, సిహెచ్ లక్ష్మిరెడ్డి, జహీర్, మౌలాలి, శివసాయి, మాస్తాన్‌బి, గీతాకృష్ణ, షాజహాన్, పి సుధాకర్, దస్తగిరి, యాకోబు, దావుద్, ఖాదర్, వాజీద్, రఫీ, సికిందర్, ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే పూర్తి స్థాయిలో సమస్యలు పరిష్కరిస్తాం



**కావలి రూరల్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త** రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమని ప్రజల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి రూరల్ మండలం చలంచర్ల పంచాయతీ పేపర్లవారిపాలెంలో గురువారం బాబు షూరిటీ...భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గుర్రం సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి పాల్గొని స్థానికుల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలకు మేలు జరగాలని, అట్టడుగున వున్న వర్గాలను అభివృద్ధి చేయాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజాభిప్రాయాలు సేకరించి వారికి చంద్రబాబునాయుడు సంతకంతో కూడిన ఒక గ్యారెంటీ పత్రాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. చంద్రబాబునాయుడు ప్రజలకు అందించనున్న పథకాలను పూర్తి స్థాయిలో తెలియజేసేందుకు ప్రతి ఇంటికి మహాశక్తి మహిళలు వెళ్లి వివరిస్తారన్నారు. ప్రతి ఇంటికి మహాశక్తి స్టిక్కర్లను అంటించి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తారన్నారు. అనంతరం గ్రామంలో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ 31వ వార్డు ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్, కావలి రూరల్, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పేపర్లవారిపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాలుష్య కోరల్లో పైనాపురం,దేవరదిబ్బ గిరిజన కాలనీ వాసులు



**ముత్తుకూరు సెప్టెంబరు6 ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గం మత్తుకూరు మండలంలోని పైనాపురం, దేవరదిబ్బ గిరిజన కాలనీ వాసులు కాలుష్య కోరల్లో చిక్కుకున్ని అల్లాడుతున్నారని జనసేన పార్టీ జిల్లా ప్రధా నకార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. గురువారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి మండలంలోని పైనాపురం, దేవరదిబ్బ ప్రాంతాల్లో పర్యటించి స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతు ఈ ప్రాంతంలో రేడియేషన్‌తో పీల్చేగాలి, త్రాగే నీరు కూడా కలుషితం అవుత న్నాయన్నారు. స్థానికంగా ఏర్పాటుచేసిన యాష్‌పాండ్ వలన తమ జీవితాలు దుర్భంగా తయారైయా య్యని స్థానికులు తమకు తెలుపగా వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు ఇక్కడికి వచ్చి పరిశీలించటం జరిగిందన్నారు. కేవలం 10 నిముషాలు కూడా ఈ ప్రాంతంలో ఉండలేక పోతున్నామని, తీవ్రమై దుమ్ము దూళీతో ఈ ప్రాంతం నిండి పోయిందన్నారు. ఈప్రాంతంలో నివసించే పేదలు, గిరిజనులు వారు బ్రతికేందుకు కూడా పోరాటం సాగించాల్సిన దుస్థితి మండలంలో నెలకొందన్నారు. పురిటి బిడ్డ దగ్గర నుండి పండు ముసలి వాళ్లదాకా అనేకమంది చర్మ సంభందిత, శ్వాసకోస రుగ్మతులకు గురి అవుతున్నారన్నారు. కాగా గత 10 సంవత్సరాల గణాంకాలు చూస్తే ఈ ప్రాంతంలో శ్వాసకోశ వ్యాధులతో మరణించినన వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. దాదాపు 300మంది గిరిజనులు ఈ కాలుష్యం వలన జీవితాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఈ సమస్యలపై ఇప్పటిక అధికారులకు అనేక వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకునే వారు లేక స్థానికుల నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ జఠిలపైన సమస్యను వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లనున్నామని వారు స్పష్టంచేశారు. ఈ ప్రాంత వాసులకు పునరావాసం కల్పించే వరకు జనసేన వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రశాంత్‌గౌడ్, హేమచంద్ర యాదవ్, అమీన్, ఖలీల్, కేశవ, మౌనిష్ వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

**వింజమూరు,సెప్టెంబర్7,ప్రభాతవార్త:**ఉదయగిరి నియోజకవర్గంలోని పేద ప్రజలకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ సంజీవిని ఆరోగ్యరథం ద్వారాఅందిస్తున్న ఉచిత వైద్యసేవలను ఈప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ పేర్కొన్నారు.

గురువారం మం డలంలో జరిగిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించి రోగులను సేవల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ఎన్‌టిఆర్ ఆరోగ్యసేవలు ఎంతగానో ఉపయోగప డుతున్నాయన్నారు. ఈ శిబిరంలో వైద్యపరిక్షలతోపాటు ఉచితంగా మందులు కూడా అందిస్తున్నా మన్నారు. ఈ శిబిరానికి విశేష స్పందన వస్తుందన్నారు.



# అమరావతి ఇంగ్లీషు మీడియంలో శ్రీక్రిష్ణాష్టమి వేడుకలు

**పొదలకూరు,సెప్టంబరు7ప్రభాతవార్త** మండల కేంద్రమైన పొదలకూరులోని అమరావతి ఇంగ్లీషు మీడియం పాఠశా లలో గురువారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కె.సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలోభాగంగా శ్రీ క్రిష్ణ పరమాత్ముని చిత్రపటానికి పూజలు నిర్వహించారు. పలువురు విద్యార్థులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలు చేసి నృ త్యాలు చేశారు. ఈ నృత్యాలు చూపరు లను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గోన్నారు.



## రైల్వే అభివృద్ధి కమిటీ చేపట్టే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి



**బిట్రగుంట, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో బిట్రగుంట స్టేషన్‌లో వున్న కనీస అవసరాలను దశల వారీగా తొలగిస్తున్నందున చేపట్టే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ బాధ్యులు ఎస్.కె.నూరుద్దీన్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన బోగోలులో గురువారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట వ్యాపారస్తులు, ప్రజాసంఘాలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. బిట్రగుంటలో రైల్వే పరంగా ఎలాంటి అభివృద్ధి జరగకపోగా ఇక్కడ వున్న కనీస సౌకర్యాల్ని దశల వారీగా ఎత్తివేస్తున్నందుకు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించామన్నారు. తాజాగా బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ తీసివేస్తూ టికెట్ బుకింగ్ కార్యాలయాన్ని ప్రైవేట్‌పరం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని దీన్ని ప్రతిఘటించకపోతే భవిష్యత్‌లో ఈ ప్రాంత వాసులంతా రైల్వే రిజర్వేషన్ కోసం సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అంతేకాకుండా కరోనా సమయంలో గతంలో నిలుస్తున్న రైళ్లు అన్ని స్టాపింగ్‌లు నిలిపివేశారని వీటిని పునరుద్దరించాలని నిరసన చేపడుతున్నామన్నారు. ఈ నిరసనకు మద్దతుగా బోగోలు, ఇబ్రహీంపేటలో వ్యాపారస్తులంతా స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి ఈ ఆందోళనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజాసంఘాలు, నేతలు, రిటైర్డ్ రైల్వే కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షులు బత్తుల రవిచంద్ర, వాకర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, దాసరి సునీల్, వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ సమావేశంలో పాల్గొన్న అధికారులపై చర్యతీసుకోవాలి



**సంగం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** సంగం పిఎసిఎస్ కార్యాలయంలో జరిగిన సంఘటనపై టిడిపి నాయకులు సంగం తహసిల్దారు కార్యాలయంలో డిప్యూటి తహసిల్దారు ప్రవీణ్‌కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. పిఎసిఎస్ కార్యాలయంలో అనధికార సమావేశంలో పాల్గొన్నవాలింటర్లు, అధికారులను సస్పెండ్ చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా టిడిపి మండలాద్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతు గత మూడు రోజుల నుండి పిఎసిఎస్ కార్యాలయంలో అనదికారంగా అధికార పార్టీనాయకులు వాలింటర్లతో సమావేశం నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి పిఎసిఎస్ కార్యాలయంలో జరుగుతున్న వాలింటర్ల తో సమావేశం అడ్డుకొని జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు షేక్ బాబు, నియోజకవర్గ మహిళనాయకురాలు మంజుల నాయుడు, కాకు వెంకటేశ్వర్లుయాదవ్, కోటు రమణారెడ్డి, విజయకృష్ణారెడ్డి, ఉక్కాల శ్రీనివాసులు, శ్రీదర్, శ్రీనివాస్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఎ అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోండి



**బిట్రగుంట, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో విఆర్‌ఎగా పనిచేస్తున్న దుగ్గిరాల పెనుకొండయ్య భూ ఆక్రమణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మండల తహశీల్దార్‌కు జువ్వలదిన్నె గ్రామ దళితవాడకు చెందిన ప్రజలు గురువారం వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో విఆర్‌ఎ అధికారాన్ని అడ్డంపెట్టుకొని ప్రాథమిక పాఠశాల ప్రక్కన వున్న రోడ్డు మార్గాన్ని ఆక్రమించి కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నాడని అదే విధంగా సర్వే నెం.691, 635,642లలో వివిధ భూముల్ని ఆక్రమించి రెవెన్యూ రికార్డులను తారుమారు చేయించాడని దీనివల్ల ఆయా సర్వే నెంబర్లలో నిజమైన అర్హులు ఇబ్బందులు పడుతూ కోర్టుల చుట్టు తిరుగుతున్నారని ఇతని ఆగడాలపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో తహశీల్దార్ దృష్టికి తెచ్చారు.

## సంగం హైస్కూల్‌ను పరిశీలించిన డిప్యూటి డిఇఒ



**సంగం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** సంగం జడ్‌పి హైస్కూల్‌ను కావలి డిప్యూటి డిఇఒ రఘురామయ్య సందర్శించారు. పాఠశాలలో మద్యహ్న బోజనం పరిశీలించారు. నాణ్యతతో ఉండాలని సూచించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయులతో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారికి పలుసూచనలు చేశారు. పదోవతరగతి విద్యార్దులపై ప్రత్యేక దృష్టిపెట్టాలని చెప్పారు. బడిబయటపిల్లల లేకుండా ప్రతి పిల్లవాడు బడిలో ఉండే విధంగా గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ మల్లయ్య, హెడ్‌మాష్టార్ బుజ్జయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావాన్ని జయప్రదం చేయాలి



**కావలి రూరల్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో ఈ నెల 15వ తేది జరిగే అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావాన్ని జయప్రదం చేయాలని పలువురు నేతలు కోరారు. కావలి సిపియం కార్యాలయంలో గురువారం శంఖారావం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ కస్టమర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడారు. 32 లక్షల కుటుంబాల కష్టార్జితాన్ని కొల్లగొట్టిన అగ్రిగోల్డ్ గజ దొంగలను శిక్షించాలని డిమాండ్ చేశారు. సర్వం కోల్పోయి ఆర్థిక, మానసిక వత్తిడులతో రోజులు నెట్టుకొస్తున్న వారి అగ్రిగోల్డ్ డిపాజిట్‌లు ఇప్పించాలని విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో ఈ నెల 15న జరిగే శంఖారావాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళూరు మాల్యాద్రి, అగ్రిగోల్డ్ బాధిత సభ్యులు జి.వి.ప్రసాద్, ఎస్.శంకరయ్య, జి.మాల్యాద్రి, టి.సురేష్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి ఉత్సవాలలో పల్లకీసేవ



**బిట్రగుంట, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం కృష్ణాష్టమి ఉత్సవాలలో భాగంగా శ్రీకృష్ణుడుకి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై క్షేత్ర స్థాయి సందర్శన



**కావలి రూరల్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో గురువారం రైతు సాధికార సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి రామారావు క్షేత్ర స్థాయిలో రైతు ఎలమందారెడ్డి పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సిఇవో రామారావు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులతో ముఖాముఖిగా ప్రకృతి వ్యవసాయంపై చర్చించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా రైతులకు ఆదాయ వ్యయాలు, ఆరోగ్యం, ఏ విధంగా మార్కెటింగ్ చేసుకుంటున్నారు క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క ప్రకృతి వ్యవసాయం క్యాడర్ 20 సెంట్లలో ఎటియం మోడల్, ఎ గ్రేడ్ మోడల్, క్యాడర్స్ అందరూ వేసుకొని వారి నెలసరి ఆదాయాన్ని కనీసం 20 వేల రూపాయలు వచ్చే విధంగా చూసుకోవాలన్నారు. అదే విధంగా వ్యవసాయ సిబ్బంది రైతులతో కూడా ఎటియం, ఏ గ్రేడ్ మోడల్స్‌ను సూచించాలని కోరారు. ఈ క్షేత్ర స్థాయి సందర్శన చాలా ఆనందంగా వుందని రైతు రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళా రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, డిపియం మాలకొండయ్య, బ్రహ్మానందరెడ్డి, పద్మజ, ఎన్ఎఫ్ఎలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి రూరల్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం ఆనెమడుగు వైసిపి నాయకుడు భరత్‌రెడ్డి తండ్రి రాంప్రసాద్‌రెడ్డి అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గురువారం రాంప్రసాద్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. భరత్‌రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## భాధ్యతగా గెలుపు కోసం కృషి చేయండి

**వరికుంటపాడు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు భాధ్యత గా గెలుపు కోసం కృషి చేయాలనీ మండల పార్టీ అధ్యక్షుడు చంద్రా మధుసూధన్‌రావు అన్నారు. మండలంలోని ఇస్కపల్లి గ్రామంలో సర్పంచ్ ఇరిగినేని నర్సమ్మ అధ్యక్షతన బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమములో భాగంగా ప్రజా వేదిక ను నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి అధికారంలోకి వస్తే మహిళ శక్తి, అన్నదాత, యువగళం, బీసిలకు రక్షణ చట్టం, పూర్ టూ రిచ్ అనే పథకాలతో ప్రజలకు గ్యారెంటి గా అమలు చేస్తామనీ హామినిస్తూ పత్రాలను ఇంటింటికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు చంద్రా మధుసూధన్‌రావు మాట్లాడుతూ అందరూ కలిసి మెలసి ,కష్టించి పార్టీ గెలుపు కోసం పాటు పడాలనీ ,త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గంలో బొల్లినేని రామారావు ను, ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబునాయుడు గెలుపించు కునేందకు ప్రతి ఒక్కరూ నడూం బిగించాలన్నారు. ఏ గ్రామానికి గ్రామానికి చెందిన వారే పార్టీ అత్యధిక మెజారిటి సాధించేందకు కృషి చేయాలనీ ,అలాగే పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన వారికి పార్టీ లో సముచితస్థానం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ ష్యూరిటీ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో మాజీ మండల కన్వీనర్ చంద్రా వెంకయ్య, గ్రామ నాయకులు యేదుపాటి రామయ్య, ఇరిగినేని వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మినారాయణ ,నేతలు తెల్లగొర్ల వెంకటయ్య, నాదెండ్ల రాజేంద్ర, వెంకటేశ్వర్లు, మైనంపాటి కొండయ్య, వెంగయ్య, యేదుపాటి లక్ష్మయ్య, ,మండల బిసి సెల్ అధ్యక్షుడు మానం కొండలరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లాభాన్, మాజీ ఎంపిటిసి సభ్యుడు నందిపాటి ఆరోన్ తదితర నేతలు పాల్గొన్నారు.

## గువ్వాడి లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**వరికుంటపాడు,, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** మండలం లోని గువ్వాడి గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో కృష్ణ భగవానుడిని అలంకరించి ,వేద మంత్రో చ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడి, గోపికల వేషధారణలో అలరించారు. ఆ చిన్ని కృష్ణుడు భువి పైకి తిరిగి వచ్చాడా అనే రీతిలో చిన్నారుల వేషధారణలు గమ్మత్తుని చ్చాయి. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రికి కృష్ణుడి ప్రత్యేకంగా అలంకరించిన రథంలో గ్రామోత్సావాన్ని మేళ తాళాలు ,తప్పెట్ల మోత, బాణా సంచా మోతల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామములోని చిన్నా, పెద్దలందరూ ఈ భగవంతుని సేవలో తీనమైయ్యారు. చిన్నారుల డిజె కోళాటం అందిరిని అలంరించింది.

## లోక్అదాలత్‌పై అవగాహన పెంచుకోవాలి



**కొండాపురం, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** సమాజంలో లోక్అదాలత్ వ్యవస్థపై అవగాహన పెంచుకొని సమన్యాయం పొందాలని కావలి లోక్అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు. కొండాపురం మండలం నేకునాంపేట జిల్లా పరిషత్ హైస్కూలు ఆవరణలో గురువారం లోక్అదాలత్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా యం.మాలకొండారెడ్డి పాల్గొని మాట్లాడారు. పేద ప్రజలకు, ఎస్సీ,ఎస్టీ ప్రజలకు ఈ చట్టం ద్వారా ఉచిత న్యాయ సహాయం, సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రాథమిక చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. లోక్అదాలత్ ద్వారా కొట్టాట కేసులు, కోర్టులకు రాని కేసులు, ఖర్చు, కాలయాపన లేని, అప్పీలు లేని అంతిమ తీర్పును సత్వరమే అందిస్తారని తెలిపారు. ఈ సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారుతి, ఉపాధ్యాయులు పాల్గొని బాలల హక్కులపై, విద్యాహక్కు చట్టంపై అవగాహన కల్పించారు.

## బుడమగుంట గిరిజన కాలనీలో అన్నదానం, దుప్పట్ల పంపిణీ



**కావలి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** ప్రవాస భారతీయుడు శింగర రవికుమార్ తన సోదరి వలమేటి సరస్వతి 3వ వర్ధంతి సందర్భంగా కావలి సమీపంలోని బుడమగుంట గిరిజన కాలనీలో గురువారం అన్నదానం చేసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడారు. తన తోబుట్టువు జ్ఞాపకార్ధంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తా నన్నారు. తన మిత్రులు సేవా కార్యక్రమాలు పర్యవేక్షిస్తారన్నారు. తాను ఉద్యోగరీత్యా అమెరికాకు వెళ్లకముందు కావలి సేవా సమితి ద్వారా సేవా కార్యక్రమాలలో పాల్గొన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన బాల్యమిత్రులు కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అంబటి శ్రీనివాసులు, వేమా నరేంద్రబాబు, ఖాదర్‌బాషా, ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలపై అవగాహన



**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలో సెప్టెంబర్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు అన్ని సచివాలయాల పరిధిలో పోషకాహార వారోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం వేదాయపాళెంలోని వెంకట్‌రెడ్డినగర్, ఆటోనగర్ ప్రాంతాలకు చెందిన అంగన్‌వాడీ సిబ్బందితో ఆ ప్రాంతానికి చెందిన గర్భిణీలు, బాలింతలకు పోషక విలువలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ కూడా పోషకాహార విలువలతో కూడిన ఆహారాన్ని భుజించాలని, దీని వలన ప్రసవ సమయంలో వచ్చే సమయంలో సమస్యలను ఎదుర్కోవచ్చన్నారు. అలాగే ప్రసవానంతరం తల్లీ పిల్లలకు ఇద్దరికి కూడా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు వీలుగా వైఎస్ఆర్ పోషణ్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిందని ఈ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి ఒక్కరూ కూడా తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత, మహిళా సంరక్షణ అధికారి ఝాన్సీ, అంగన్‌వాడీ ఉద్యోగులు కృష్ణప్రియ, సులోచన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన మందా రమణయ్య



**నెల్లూరు సెప్టెంబర్ 7, ప్రభాత వార్త–వైద్యం :** తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమక్షంలో చింతలపాళెంకి చెందిన వైసీపీ నేత మందా రమణయ్య అల్లీపురంలోని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో తెలుగుదేశం పార్టీలో గురువారం చేరారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా కసుమూరులో సర్పంచ్‌గా పోటీ చేసి 800 ఓట్లు సాధించి బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన రమణయ్య టీడీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఈ చేరికల్లో ఆయనతోపాటు టీడీపీలో చేరారు.

## పోషకాహార మాసోత్సవాలు

**ముత్తుకూరు, సెప్టెంబర్7, ప్రభాతవార్త:** ముత్తుకూరు మండలంలోని నారికేళ్ళపల్లి పంచాయతీ సుబ్బారెడ్డిపాలెం అంగన్‌వాడీ అంగన్‌వాడీ సెంటర్ నందు గురువారం పోహకాహార మాసోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎ.సుబ్బమ్మ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు, చిక్కీలు ఆహారం తీసుకోవాలన్నారు. అనంతరం పౌష్టికాహారంపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం బీనాకుమారి, కోటమ్మ, మహిళా సంరక్షణ కార్యదర్శిని ప్రత్యూష, సర్పంచ్ అత్తిపాటి భాస్కర్, అంగన్‌వాడీ టీచర్స్ మాధవీలత, డి.సుమతి, బి.కృష్ణమ్మ తదితరులు హాజరైయ్యారు.

## సీఆర్‌సీ సంస్థ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం సంయుక్త ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో మైత్రి హోమ్ రూరల్ ఫౌండేషన్ సహకారంతో దివ్యాంగులకు, సామాన్య ప్రజలకు ఉచిత గుర్తింపు శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వివిధ రకాల స్పెషలిస్ట్ ఫిజియోథెరపిస్ట్‌లు పరీక్షలు నిర్వహించి వారికి ముందు జాగ్రత్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఆర్‌సీ సంస్థ అధికారి రామాంజనేయులు మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలకు స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, వృతిపరమైన చికిత్స నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఆర్‌సీలు అందిస్తున్న ఉచిత సేవలను ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్జీవో డైరెక్టర్ రమా, ఫిజియోథెరపిస్ట్ రాకేష్, తదితరులు ఉన్నారు.

## లోకోస్ యాప్ వేగవంతం కావాలి



**కోవూరు, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** కోవూరు మండలానికి సంబంధించి పొదుపు గ్రూపులను లోకోస్ యాప్‌లో నమోదు చేసే కార్యక్రమాన్ని మరింత వేగవంతం కావాలని కోవూరు ఏరియా కోఆర్డినేటర్ లలిత అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం కోవూరు మండలంలోని వీవోఏలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో 1200 గ్రూపులకు గానూ 650 గ్రూపులు మాత్రమే ఈ యాప్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలినవి కూడా త్వరితగతిన నమోదు చేసేలా చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా జగన్న తోడు పథకానికి సంబంధించి లబ్ధిదారుల గుర్తింపు కార్యక్రమాన్ని సకాలంలో చేపట్టేలా దృష్టి పెట్టాలన్నారు. రికార్డు రిజిస్టర్ల నిర్వహణ పారదర్శకంగా చేపట్టేలా చూడాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం డీఆర్‌డీఏ ద్వారా కూరగాయల విత్తనాలను అందజేయడం జరుగుతుందని, పొదుపు గ్రూపుల సభ్యుల ఇళ్ల ప్రాంతాల్లోవ వీటి సాగు చేపట్టేలా మహిళల్లో అవగాహన పెంచాలన్నారు. ఈ సందర్భంగా వీవోఏల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఏపీఎం వెంకటస్వామి, వెలుగు సీసీలు రాజశేఖర్, రాము, సౌరి, వసంత, తదితరులు ఉన్నారు.

## బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి



**కోవూరు, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులకు చదువు యొక్క సారాంశాన్ని వివరించి బడి ఈడు పిల్లలందురూ బడిలో ఉండేలా తగు చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో దీనికి సంబంధించి ఎంఈవో–2 చెంచులక్ష్మమ్మతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 10వ తరగతి ఫెయిల్ అయ్యి మరలా పరీక్ష రాయని వారిని గుర్తించి అటువంటి వారికి మరలా పరీక్ష రాయించేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ విధంగా మండలంలో 10614 మందిని గుర్తించగా.. అందులో 179 మంది ఇంకా పరీశీలనకు రాలేదన్నారు. వారిని కూడా గుర్తించి బడిలో చేర్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో విద్యాశాఖ సీసీలు ఉన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కోవూరు, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** కోవూరులోని వీరాంజనేయస్వామి దేవస్థానంలో వెలసి ఉన్న శ్రీ కృష్ణ పరమాత్మునికి గురువారం కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రాత:కాలమునే అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో సాంప్రదా యబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్త బృందం ఆధ్వర్యంలో హరినామ సంకీర్తనలు సాంప్రదాయబద్దంగా చేపట్టారు. అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి దుర్మరణం



**కందుకూరు, సెప్టెంబర్7, ప్రభాతవార్త:** లింగసముద్రం మండలంలోని మాలకొండరాయునిపాలెం గ్రామంలో ట్రాక్టర్ బోల్తా పడి ఓ వ్యక్తి దుర్మరణం అయ్యాడు. వివరాల ప్రకారం మాలకొండ రాయుని పాలెంకు చెందిన రైతు పొలంలో సేద్యం చేసిన అనంతరం తిరిగి ఇంటికి వస్తుండగా ముక్తేశ్వరం రెవెన్యూలో చెరువు మలుపు వద్ద గురువారం మధ్యాహ్నం 12:30గంటల సమయంలో ఈ సంఘటన జరిగింది. ఎదురుగా ఆటో వస్తుండడంతో మలుపుల వద్ద సడన్ బ్రేక్ వేయడంతో పక్కనే ఉన్న చెరువులోకి ట్రాక్టర్ బోల్తా కొట్టినట్లు స్థానికులు తెలిపారు. ఈ దుర్ఘటనలో డ్రైవర్ కసిరెడ్డి శ్యామ్ అక్కడికక్కడే మృతి చెందాడు.

## స్త్రీనిధి రుణాలు చెల్లింపులకు కొత్తపద్ధతికి శ్రీకారం



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 7, ప్రభాత వార్త** డీఆర్‌డీఏ వైకేపీ ప్రాజెక్టు డైరక్టర్ వారి ఛాంబర్‌లో నిర్వహిం చిన ప్రత్యేక సమా వేశంలో స్త్రీనిధికి సంబంధించి స్త్రీ నిధి రు ణాల చెల్లింపులు విషయంలో ఒక కొత్త పద్ధతికి శ్రీకారం చుట్టడం జరిగింది. తద్వారా సభ్యులు చెల్లించే స్త్రీనిధి రుణ చెల్లింపులు నేరుగా సభ్యురాలు ఖాతా నుంచి స్త్రీనిధి ఖాతాకి జమ కావడం జరుగుతుంది. ఈ విధానంలో ఎలాంటి పొరపాట్లు జరగడానికి అవ కాశం లేకుండా చేయడానికి, యూపీఐ యూపీఐ చెల్లింపులను ప్రోత్సహించి సభ్యురాలికి త్వరితగతిన జమ అయ్యే విధంగా చూడడానికి ఈ పద్ధతి ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనికి సంబందించి మన నెల్లూరు జిల్లాలో ప్రధమంగా మూడు మండలాలలో అనగా వెంకటాచలం, చేజర్ల, కొడవలూరు మండలా లలో ఈ యొక్క పేటీఎం చెల్లింపుల విధానాన్ని అమలు చేసే విధంగా ప్రాజెక్టు డైరక్టర్ డీఆర్‌డీఏ వైకేపీ ఎస్వీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా వారు సాంబశివారెడ్డి గురువారం రోజున డీఆర్‌డీఏ కార్యాలయం నందు మూడు మండలాల వీఓఏలకు సంబంధిత మండల ఏపీఎంలు, సీసీలు, సంబంధిత క్లష్టర్ స్త్రీనిధి మేనేజర్ల సమావేశంలో పేటీఎం చెల్లింపుల పరికరాలను అందించడం జరిగింది.

**మహిళా సంఘ సభ్యులలో వెల్లువిరిసిన ఆనందం:** ఈనెల నుండి అందరు సంఘ సభ్యులు కోరిక మేరకు వారి యొక్క అవసరం మేరకు సంఘంలోని పది మంది సభ్యులకు స్త్రీనిధి రుణం అందే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ రుణాన్ని ప్రతి సభ్యురాలు కూడా ఖచ్చితంగా జీవనోపాధికి ఉపయోగించి తద్వారా తన జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకునే విధంగా స్త్రీనిధి రుణం అందించడం జరుగుతుంది. ఈ క్రమంలో ప్రతి సభ్యురాలికి స్త్రీనిధి రుణం అందించే విధంగా తగు చర్యలు చేయడం జరిగింది.

## వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం: కురుగొండ్ల రామకృష్ణ



**సైదాపురం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త** రాష్ట్రంలోని వైసీపీ పరిపాలనలో అభివృద్ధి శూన్యమని వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి కురుగొండ్ల రామకృష్ణ ధ్వజమెత్తారు. బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మలిచేడు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు కట్ట మోహన్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి గురువారం కురుగొండ్ల రామకృష్ణ ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారంటీకి సంబంధించి బాండ్ రూపంలో ఉన్న పత్రాలను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పూర్తిగా అభివృద్ధి శూన్యంగా ఉందని, గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి మాత్రమే కనపడుతుందని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వస్తే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు, నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, దిలీప్ చౌదరి, వెంకటేశ్వరరెడ్డి, కిరణ్‌కుమార్ యాదవ్, కృష్ణమూర్తి, సురేంద్ర, రమణయ్య నాయుడు, మోహన్‌రావు, తోట శ్రీనివాసులురెడ్డి, రాజశేఖర్‌రాజు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నారాయణలో 41వ ఈఎన్‌టీ రాష్ట్రస్థాయి సదస్సు




**నెల్లూరు సెప్టెంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8నుంచి మూడు రోజులపాటు ఏఓఈఏపికాన్ 41వ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక సదస్సు నిర్వహిస్తున్నామని నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, డాక్టర్ పి శ్రీనివాసులరెడ్డి, చెవి, ముక్కు, గొంతు వ్యాధుల చికిత్స విభాగాధిపతి డాక్టర్ కృష్ణచైతన్య, అదనపు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ హరీష్‌లు పేర్కొన్నారు. గురువారం నారాయణ మెడికల్ కళాశాలలోని మెడికల్ సూపరింటెండెంట్ ఛాంబర్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సదస్సులో చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు సంబంధించిన అధునాతన వైద్య విధానాల గురించి ఈ సదస్సులో చర్చించడం జరుగుతుందని, నూతన వైద్యులు, విద్యార్థులకు ఈ సదస్సు ఎంతగానో దోహదపడుతుందని, తద్వారా చెవి, ముక్కు, గొంతు సమస్యలతో బాధపడే వారికి అధునాతనమైన మెరుగైన చికిత్సలను అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. సదస్సుకు దేశం నలుమూలల నుండి దాదాపు 400మందికి పైగా వైద్యులు పాల్గొంటారన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సులో మొదటి రోజు చెవి, రెండో రోజు ముక్కు, మూడో రోజు స్కల్‌బేస్ గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఈఎన్‌టీ వైద్యులు డాక్టర్ జి రమేష్‌బాబు, డాక్టర్ షంషీర్, ఏజిఎం ఏసి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు మట్టి, గ్రావెల్‌ని చంద్రబాబు చంద్రయాన్ నుండి తెప్పిస్తాడా



**కావలి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త** అభివృద్ధి కార్యక్రమాలకు కానీ పేదవారు ఇళ్లు కట్టుకోవడానికి కానీ మరేతర అవసరాలకైనా మట్టి, గ్రావెల్ అవసరమని వీటిని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏమైనా చంద్రయాన్ నుండి రాకెట్ల ద్వారా తీసుకువస్తాడా అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎద్దేవ చేశారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 33వ వార్డులో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 176వ రోజు జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి వార్డు ఇన్‌చార్జ్ అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, వార్డు ప్రజలు ఘనస్వాగతం పలికారు. మేళతాళాలతో, భారీ బాణాసంచా శబ్దాల మధ్య మహిళలు హారతులు పట్టి ఆయనను దుశ్సాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. వార్డులోని అయ్యప్పస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులోని ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు అందజేశారు. ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతిపక్షాలు, పచ్చమీడియా లేనిపోని అబండాలు వేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇసుకను ఒక ప్రైవేట్ పాలసీకి అప్పజెప్పడం జరిగిందన్నారు. నేను ఇసుకను తరలిస్తున్నట్లు లేనిపోని అబండాలు వేస్తున్నారని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 118 కోట్ల రూపాయలు అక్రమాలకు పాల్పడితే ఒక్క పచ్చ మీడియా కూడా ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. తాను పోలీసులను అడ్డంపెట్టుకొని పర్యటిస్తున్నానని చెబుతున్నారని అంత అవసరం తనకు లేదని ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఘనస్వాగతం పలుకుతున్నారన్నారు. ఎన్నికలు వస్తున్నాయంటే కలుగుల్లో ఎలుకలు లాగా ఏదేదో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. అక్రమంగా గ్రావెల్ తరలిస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలి కానీ నాకు గ్రావెల్‌తో సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజలకు అవసరమైన వాటి మీద పోరాడరని, ప్రజల గురించి పట్టించుకోరని ఎన్నికలు వస్తున్నాయంటే వచ్చి ఏదో జరుగుతుందని, ఏదో చేయాలని లేనిపోనివి మాట్లాడుతుంటారని చేతనైతే ప్రజలకు ఉపయోగపడే పనులు చేసి వారిలో స్థానం సంపాదించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, పొనుగోటి అనూరాధ, పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి శ్రీనివాసులు, మండలి కృష్ణారావు, దేగా రామయ్య యాదవ్, కుందుర్తి కామయ్య, కాటా శ్రీనివాసులురెడ్డి, జనిగర్ల మహేంద్ర యాదవ్, తిరివీధి ప్రసాద్, వేమిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, కనపర్తి రాజశేఖర్, గుర్రం వెంకటేశ్వర్లు, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ అండతోనే నా గెలుపు సాధ్యం



**నెల్లూరు సెప్టెంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** మీ అండ దండలతోనే నేను ఎమ్మెల్యేగా గెలిచేందుకు సుసాధ్యం అవతుందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రూరల్ నియోజకవర్గంలోని 28వ డివిజను పరిధిలోని చైతన్యపురి కాలనీలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజానాయుడు ఆధ్వర్యంలో జరిగిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరైయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ పార్టీ గుర్తు సైకిల్‌పై మీటును వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కష్టకాలంలో నాకు అండగా ఉన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చేస్తున్నాన న్నారు. తాళ్లపాక అనూరాధ, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, సీహెచ్ అహల్య, సీహెచ్ సాయి సునీల్, శాంతినాయుడు, తోట శోభారాణి, టి దామోదర్, మన్నెం పెంచల నాయుడు, ఎం వెంకటేశ్వర్లు, సురేష్‌రెడ్డి, పుష్పరాజు, మునిశేఖర్, ఏరాజేష్, సుబ్బన్న, ఈశ్వరరావు, రాంబాబు, రమేష్ నాయుడు, ఏ మధు, రాజశేఖర్, సుబ్బరాజు, అశోక్‌నాయుడు, ఎం రాము, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారమే తొలగింపులు



**కోవూరు, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** గ్రామాల నుంచి పర్మినెంట్ గా వెళ్లిన వారు, మృతిచెందిన వారు వారి ఓట్లకు సంబంధించి ఒకటికి రెండు పర్యాయాలు నోటీసులు ఇచ్చిన తర్వాత వారి నుంచి ఎటువంటి సమాధానం రాని పక్షంలో మాత్రమే ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అటువంటి ఓట్లను తొలగించడం జరుగుతందని కోవూరు నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేకాధికారి ఎం. రాజా రమేష్ ప్రేమ్‌కుమార్ అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన తహసీల్దార్ ఎం. పద్మజతో పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గానికి సంబంధించిన 268628 ఓట్లకు గానూ అందులో 268454 ఓట్లను నిశితంగా పరిశీలించడం జరిగిందన్నారు. 170 ఓట్లు సాంకేతిక సమస్యల కారణంగా గుర్తించడం వీలు కాలేదన్నారు. 13498 ఓట్లు పర్మినెంట్‌గా మేగ్రేడ్ అయినట్లు సమా చారం. వీరికి కూడా ఒకటికి రెండు సార్లు నోటీసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కోవూరు నియోజక వర్గంకు సంబంధించి 1301 ఓట్లు వేరే నియోజకవర్గానికి తమ ఓట్లను బదిలీ చేసుకోవడం జరిగిందన్నారు. ఇటువంటి వారికి ఫామ్-బి ద్వారా నోటీసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. చేసే ప్రక్రియ అంతా పారదర్శ కంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం జరుగుతుందన్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధనకై అఖిలపక్ష సమావేశం




**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** ఎమ్మార్పీయస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలో ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీయస్ ఎంఎస్‌పీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించినట్లు జిల్లా ఇన్‌చార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, ఆల్‌ఇండియా ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇట్టా వెంకటేశ్వర్లు, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పు భాస్కర్‌రావు, వడ్డెర సంఘం నాయకులు గుంజి సుధాకర్ వడ్డెర, వల్లెపు వెంకటేశ్వర్లు పాల్గొని ఎమ్మార్పీయస్ పోరాటం న్యాయమైందని, వర్గీకరణ కచ్చితంగా ఈ నెల 18వ తేది నుంచి 22 వరకు జరుగు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే విధంగా పార్టీ తరపున పూర్తిగా మద్దతు తెలుపుతామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ తెలిపారు. అదేవిధంగా వివిధ సంఘాల నాయకులు కూడా వర్గీకరణకై పోరాటంలో ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు మద్దతుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ జిల్లా కన్వీనర్ గోపాలసుధాకర్, ఎంఎస్‌పి కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ, సీనియర్ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ కోళ్ళగట్ల రమేష్ మాదిగ, ఎమ్మార్పీయస్ జిల్లా కో కన్వీనర్ సూరిపాక ఉదయ్‌కృష్ణ, ఎంఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ అడుసుమిల్లి వేణు మాదిగ, ఎమ్మార్పీయస్, ఎంఎస్‌పి, ఎంఎంఎస్, ఎంఎస్‌ఎఫ్ నాయకులు తాటిపర్తి లక్ష్మయ్య మాదిగ, గంగపట్ల లక్ష్మమ్మ, అక్కిలగుంట యేసుమాదిగ, దుద్దు రవి, ఐమూరి మహేష్, బి.మనోహర్, వడ్లపల్లి రమణమ్మ, వై.నవీన్, సి.హెచ్.పెంచలయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత వర్గాల భూముల ఆక్రమణలపై కలెక్టర్ ఫిర్యాదు



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త** జిల్లాలో వివిధ దళిత వర్గాలకు సంబంధించి భూ సమస్యలు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ కేసులు, మానిటరింగ్ రిలీఫ్ ఫండ్ గురించి గురువారం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి ఎస్ఎన్‌పీఎస్ సమితి రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి వరం ఫౌండేషన్ ఛైర్మన్, మాజీ జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు కొప్పాల రఘు వారి బృందం, అనంతరం కొప్పాల రఘు కలెక్టర్ వారికి వివిధ సమస్యలు వివరిస్తూ జిల్లాలో ప్రతి మండలం పరిధిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సామాజిక భవనాలను ఏర్పాటు చేయుటకు 5 సెంట్లు ప్రభుత్వ భూమిని కేటాయించి ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ కింద వచ్చే నిధులను వెచించి భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకూరుపేట మండల పరిధిలోని కొరుటూరు గ్రామ దళిత వాడకు సంబంధించి స్మశాన వాటికి దారి ఏర్పాటు చేయాలని గతంలో కూడా జిల్లా స్థాయి డీవీఎంసీ సమీక్షలో వివరించిన ఇంత వరకు దానిపై ఎలాంటి చర్యలు తీసుకోబడలేదుని వెంటనే పరిష్కరించాలని కోరారు. కలిగిరి మండలం లక్ష్మీపురం, కందులవారిపల్లి గ్రామంలో ఉన్న 50 దళిత కుటుంబాలకు రోడ్డును ఏర్పాటు చేయాలని కోరారు. వెంకటాచలం నందు జగనన్న మిక్స్ కాలనీలో దళితులకు చోటు లేకుండా వారికి కేటాయించిన ఇంటి ప్లాట్లను తొలగించి ఊరు బయట చివరన ఇళ్ల స్థలాలను కేటాయింపులో అన్యాయం జరుగుతుందని దానిపై వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అన్ని కులాలు వారితో కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు. అదురుపల్లి, పొదలకూరు, వెంకటాపురం గ్రామాల నందు ఎక్కువగా దువా క్రమంలో జరిగి ఉండమని ఇది కేవలం రాజకీయ అండదండలతో ఎలాంటి విచార్యులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. రెవెన్యూ రికార్డులో నమోదైన హక్కుదారులు అనుమతులు లేకుండా దొంగ రిజిస్ట్రేషన్లు పొదలకూరు సబ్ రిజిష్టర్ కార్యాలయంలో చేయించుకుని ఆ యొక్క డాక్యుమెంట్లతో లోన్లు పొంది ప్రభుత్వాలను వ్యవస్థను తప్పుదారి పట్టిస్తున్నారని తెలిపారు. విడవలూరు మండల పరిధిలోని ఉన్న జేఆర్పీలు రూ.6500 తక్కువ జీతం కలిగినవారిని ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేసి వారికి ప్రభుత్వ పథకాలు రానీయకుండా గ్రామ సచివాలయం సిబ్బంది దళితులను ఇబ్బంది పెట్టే విధంగా పాల్పడుతున్న వారిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కోరారు. కృష్ణపట్నం, నేలటూరు గ్రామంలో మత్స్యకారులైన వారి గ్రామాల్లో జెన్కో నుంచి వచ్చే బూడిత వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారని వారికి కేటాయించిన ఇంటి స్థలాలు, వ్యవసాయ భూములను వెంటనే కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. అంతేకాదు జిల్లాలో ఎస్సీ,ఎస్టీల రక్షణ కొరకు ఏర్పాటు చేస్తున్న డీవీఎంసీ సభ్యులపై కొంత మంది అధికారులు కక్షపూరితమైన చర్యలకు ఈ తరహాలో ఆత్మకూరు డివిజన్ స్థాయి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కమిటీ సభ్యులు ఎర్రబెల్లి ఎర్రగుంట పెంచలయ్యపై అదే గ్రామానికి చెందిన ఎస్టీ మహిళ అయినా అమాయక దళిత బిడ్డ చేత తప్పుడు కేసులు నమోదు చేసి ఉన్నారని ఆ యొక్క కేసుపై మెజిస్ట్రేట్ అధికారం కలిగిన అధికారి ద్వారా ఎంక్వైయిరీ చేసి పూర్వపరాలు పరిశీలించాలని కోరారు. మా సమస్యలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఎప్పటికప్పుడు అన్నింటిని పరిశీలించి చర్యలు చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌పీఎస్ సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దుద్దు రమేష్‌బాబు, సమితి జిల్లా కార్మిక సంఘం గౌరవ సలహాదారులు వి.వెంకటేశ్వర్లు, సమితి కార్మిక సంఘం జిల్లా సభ్యులు కసుమూరు కార్తీక్, ఆత్మకూరు డివిజన్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కమిటీ సభ్యులు ఎర్రగుంట పెంచలయ్య, సమితి కొవ్వూరు నియోజకవర్గం కన్వీనర్ జొన్నవాడ రామయ్య వారితో పాటు బాధితులైన మంజులమ్మ, వెంకట సుబ్బయ్య, నూలు అంకమ్మ, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.




## అంకమ్మతల్లి విగ్రహాప్రతిష్ఠాపనకు తరలివెళ్లిన భక్తులు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 7, ప్రభాతవార్త** కందుకూరులో గురువారం నిర్వహించిన శ్రీ అంకమ్మతల్లి విగ్రహాపునప్రతిష్ఠాపన కార్యక్రమానికి వలేటివారిపాలెం నుంచి పలువురు భక్తులు తరలివెళ్లా రు. శాసన సభ్యులు మహీధర్‌రెడ్డి నేతృత్వంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయపు నర్నిర్మాణం ఏడాది కిందట చేపట్టారు. ఇందులో బాగంగా గురువారం అమ్మవారి విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలుతో పాటు కందుకూరు మాజీ శాసనసభ్యులు డా॥ దివి శివరామ్ దంపతులు, మండలంలోని అత్తంటివారిపాలెం నివాసి శాసనమండలి పట్టబద్రుల సభ్యులు కంచర్ల శ్రీకాంత్, మాలకొండ ఆలయ కమీషనర్ కె.బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమంలో బాగంగా మాలకొండ ఆలయ సిబ్బందితోపాటు అన్నదాన సేవకుల సేవలను సైతం ఈ కార్య క్రమంలో వినియోగించారు.

## వైసిపి నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చించివేసారని ఫిర్యాదు




**కావలి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త** కావలి పట్టణం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో వైసిపి నాయకులు ఏర్పాటు చేసిన వైనాట్ 175 ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారని గురువారం కావలి పట్టణ వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి స్థానిక ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కావలి వన్‌టౌన్ ఎస్ఐ జమావలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ వినతి



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త** ఆత్మకూరు నియోజకవర్గంలో సంగం మండల కేంద్రంలోని వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో సెలవు దినంలో ప్రభుత్వ అధికారులు, వాలంటీర్లు, వైసీపీ నాయకులు కలిసి తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లు తొలగించడానికి చేస్తున్న ప్రయత్నాలు గురించి ఆధారాలతో సహా తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని డీఆర్ఓకు వినతిపత్రం సమర్పించారు. చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రజా విశ్వాసం కోల్పోయిన వైసీపీ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవలేమని భావించి, ఓటర్ల జాబితాలో టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగించడానికి ప్రయత్నాలు చేస్తుందన్నారు. అందులో భాగంగా నిన్నటి రోజున ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన సంగంలో ప్రభుత్వ కార్యాలయం అయిన సొసైటీ కార్యాలయంలో అది కూడా సెలవు దినంలో ప్రభుత్వ అధికారులు, వాలంటీర్లు, వైసీపీ నాయకులు సమావేశమై టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగించడానికి ప్రయత్నాలు చేస్తుండగా వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి స్వయంగా వారిని పట్టుకోవడం జరిగింది. నిజంగా టీడీపీ ఓట్లు తొలగించే కుట్ర లేకుంటే అక్కడ అది కూడా సెలవు దినాలలో ప్రభుత్వ కార్యాలయంలో వైసీపీ నాయకులు, స్థానిక శాసనసభ్యులు వ్యక్తిగత సహాయకులు, వాలంటీర్లు వీఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేసి వారి వద్ద నుండి వారి సెల్‌ఫోన్లు తీసి పక్కన ఎందుకు పెట్టారు, దీనిని బట్టే వారి కుయుక్తులు ఎమిటో తెలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి ఉచ్చు బువనేశ్వర ప్రసాద్, ఐటీడీపీ అధ్యక్షులు ఎస్‌కే రసూల్, సంగం మండల పార్టీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్, సెక్రటరీ బాబు విజయ్ కృష్ణారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కాకి వెంకటేశ్వర్లు యాదవ్, మంజుల, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రరెడ్డి, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు సుంకర పెంచల చౌదరి, సెక్రటరీ కేతా విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, సెప్టెంబరు 7 ప్రభాత వార్త :** కోవూరు మండలంలోని జగనన్న కాలనీల్లో జరుగుతున్న గృహ నిర్మాణ పనులు మరింత వేగవంతం కావాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో గురువారం గృహ నిర్మాణ పనులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారుల్లో మరింత అవగాహన కల్పించి నిర్మాణాలు వేగవంతం అయ్యేలా దృష్టి పెట్టాల న్నారు. ఈ నెలాఖరులోగా అనుకున్న లక్ష్యాలు నూరుశాతం పూర్తయ్యేలా గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.